

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

09 అక్టోబర్ 2025 పేజీలు : 08

### మంత్రి అచ్చెన్నాయుడు

## నెల్లూరు ఏఎంసీ చైర్మన్ భేటీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** విజయవాడలో రాష్ట్ర వ్యవసాయశాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, పశు సంవర్ధకశాఖ, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును నెల్లూరు అగ్రికల్చరల్ మార్కెటింగ్ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, సెక్రటరీ శ్రీనివాసులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని కలిసి నెల్లూరు మార్కెట్ల అభివృద్ధి గురించి చర్చించారు. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. నెల్లూరు మార్కెట్ల అభివృద్ధిలో తనవంతు పూర్తిస్థాయి సహకారాన్ని అందిస్తానని తెలిపారు.

### 3.11 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను

## ప్రారంభించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పాత వెల్లంటి గ్రామంలో 3 కోట్ల 11లక్షలతో నిర్మించిన నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఈ విద్యుత్ సబ్ స్టేషన్ వల్ల పాతవెల్లంటి, కొత్త వెల్లంటి, గొల్లకందుకూరు, సజ్జాపురం, కందమూరు గ్రామాల ప్రజలకు ఇక కరెంటు కష్టాలు ఇకమీదట ఉండవని తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో అతి త్వరలో పొట్టేపాలెం కలుజు మీద బ్రిడ్జి పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా 18 గ్రామాలు, 1, 2, 12 డివిజన్‌లలో 80 వేల మందికి 24 గంటల కరెంటు, త్రీ ఫేస్ కరెంటు కష్టాలు ఇక ఉండవని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం, సీపీఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారుల నిర్లక్ష్యం

- న్యాయమూర్తే స్వయంగా సుమోటో కేసు నమోదు
- పత్రికలో వార్తకు న్యాయమూర్తి స్పందన
- జిల్లా అధికారులకు కోర్టు నోటీసులు
- నిర్లక్ష్యానికి సమాధానం చెప్పాలని ఆదేశం

2లో



### రీసైక్లింగ్ యూనిట్‌ల ఏర్పాటుకు

# పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి

**నెల్లూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్ :** వ్యర్థాలను విలువైన సంపదగా మార్చేందుకు జిల్లాలో రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ 4.0పై పారిశ్రామికవేత్తలకు జిల్లా పరిశ్రమలశాఖ, పర్యావరణ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ.. ప్రతిరోజూ 350 టన్నుల తడి, పొడి వ్యర్థాలను నెల్లూరు నగరపాలక సంస్థ సేకరిస్తుందని, ఈ వ్యర్థాలను రీసైక్లింగ్ ప్లాంట్ల ద్వారా విలువైన సంపదగా తయారు చేయవచ్చన్నారు. పారిశ్రామికవేత్తలందరూ రీసైక్లింగ్ యూనిట్ల స్థాపనకు ముందుకు రావాలని, ప్రభుత్వపరంగా పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీలు, అనుమతులు సకాలంలో అందించి ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. రీసైక్లింగ్ ప్లాంట్ల ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. మన ప్రాంతమంతా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ డాక్టర్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగానే సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థ రీసైక్లింగ్ పాలసీ 4.0 (2025-30)ను ప్రభుత్వం ఆమోదించినట్లు చెప్పారు. ఈ పాలసీ ద్వారా వ్యర్థాలను పునర్వినియోగం చేయడం, రీసైక్లింగ్ చేయడం ద్వారా వేస్ట్-టు-వెల్త్ దిశగా రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. పరిశ్రమలు ఒకరి వ్యర్థాలను మరొకరి వనరులుగా వినియోగించుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సుమారు 85 లక్షల వరకు పేరుకుపోయిన చెత్తను క్రమక్రమంగా

-మిగతా 2లో





# వక్ఫ్ ఆస్తులను కాపాడటం ఎంత ధర్మమో..

## వాటి ఆదాయాన్ని పెంచడం కూడా అంతే ధర్మం

- 13 ఎకరాల భూమిలో కేవలం జంగిల్ క్లియర్ చేసి ప్రహరీ గోడ నిర్మించబోతున్నాం
- కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలతో చర్చించి ప్రణాళిక రచిస్తాం
- నేను చైర్మన్ అయ్యాక.. వక్ఫ్‌బోర్డు ఆదాయాన్ని రెండింతలు పెంచాను
- రాష్ట్రవ్యాప్తంగా 28 ప్రదేశాల్లో స్కిల్‌డెవలప్మెంట్ కేంద్రాలు ప్రారంభిస్తున్నాం
- నవంబర్ 11న చంద్రబాబుచే వర్చువల్‌గా ప్రారంభిస్తాం
- రూ.15 కోట్లతో వచ్చే ఏడాది నుంచి 500 మంది ముస్లిం విద్యార్థులకు ఉచిత విద్య
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని పరమేశ్వరి నగర్‌లో గల జామియా మసీదుకు చెందిన 13.30 ఎకరాల వక్ఫ్ భూమిని ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ ముస్లిం నాయకులు, మత పెద్దలతో కలిసి బుధవారం పరిశీలించారు. పరిశీలించిన అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ.. గతంలో పూర్వీకులు రాష్ట్ర వ్యాప్తంగా 67 వేల ఎకరాల భూమిని వక్ఫ్ చేశారని, వక్ఫ్ చేయడం అంటే దేవుడికి ఇవ్వటం అని తెలిపారు. వక్ఫ్ సంస్థలు వాటి యొక్క భూములతో ఆదాయాన్ని పెంచుకొని సంస్థలు నడుపుకోవటానికి పూర్వీకులు వనరులను ఇచ్చారని తెలిపారు. కాలక్రమేణ

-మిగతా 2లో

### అర్హులైన వారందరికీ

# టిడ్కో ఇల్లు

## కమిషనర్ నందన్



నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ టిడ్కో గృహాల మంజూరు అంశంపై హౌసింగ్ విభాగం అధికారులతో కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. టిడ్కో గృహాలను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసేందుకు చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

లోపల పేజీలో

# ఉన్నతాధికారుల నిర్లక్ష్యం

- న్యాయమూర్తే స్వయంగా సుమోటో కేసు నమోదు
- పత్రికలో వార్తకు న్యాయమూర్తి స్పందన
- జిల్లా అధికారులకు కోర్టు నోటీసులు
- నిర్లక్ష్యానికి సమాధానం చెప్పాలని ఆదేశం



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ఒక దినపత్రికలో 'నిర్లక్ష్యానికి పరాకాష్ట' పేరుతో ప్రచురితమైన ఒక వార్తను చూసి స్పందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఆ క్లిప్పింగ్‌ను సుమోటో కేసుగా స్వీకరించి సంబంధిత అధికారులకు నోటీసులు పంపారు. ఈ వార్త జిల్లా కోర్టు ప్రాంగణంలో సంచలనం కలిగించింది. ప్రభుత్వ ఖజానాకు గండిపడుతున్నా.. పట్టి పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించే ంది అధికారులు ఉన్న ఈ రోజుల్లో నిత్యం కోర్టు కేసులతో సతమతమవుతూ శ్రమించే న్యాయమూర్తి ఈ నిర్లక్ష్యానికి కారకులెవరో తేల్చేందుకు నడుం కట్టారు. ఆ లబ్ధిదారులకు వాటిని అందించే దారులు వెదుకుతున్నారు. వివరాల్లోకి వెళితే.. గత నెల 26న ఒక దినపత్రిక జిల్లా పేజీలలో ఒక వార్త ప్రచురితమైంది. ప్రభుత్వం ప్రజల ప్రయోజనార్థం వారి జీవితాల్లో వెలుగులు నింపే ఉద్దేశంతో కొన్ని ఈ ఆటోలు, ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, హైడ్రాలిక్ ర్యాలీలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి అందించేందుకు సిద్ధం చేసింది. వీటి విలువ సుమారు 10 కోట్లు ఉంటుందని అంచనా. వీటిని అన్నింటిని బుజబుజ నెల్లూరు చైతన్యనగర్‌లోని ఒక ఖాళీ స్థలంలో ఉంచారు. అక్కడితో అధికారులు వారి పనైపోయిందని భావించారు. వాహనాలపై ఎస్సీ కార్పొరేషన్, పంచాయతీరాజ్ శాఖల పేర్లు కూడా ముద్రించి ఉన్నాయి. ఈ వాహనాలు ఇప్పటికైనా వినియో గంలోకి తెస్తే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని ఆ పత్రిక వార్త సారాంశం. ఈ వార్త తమ దృష్టికి రాగానే జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారు. కోట్ల విలువైన ప్రజాధనం దుర్వినియోగం అవుతుంటే, సంబంధిత శాఖలు నిమ్మకు నీరెత్తి ఉన్న విషయాన్ని గుర్తించి వెంటనే ఈ పత్రిక క్లిప్పిం గునే సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేయాల్సిందిగా సంబంధిత న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే.వాణిని ఆదేశించారు. మునిసిపల్ కార్పొరేషన్‌కు, ఎస్సీ కార్పొరేషన్‌కు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు నోటీసులు పంపాలని కూడా ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఎస్సీ కార్పొరేషన్ మున్సిపల్ అధికారులు బుధవారం కోర్టుకు హాజరయ్యారు. పొంతన లేని సమాధానాలు వారి నుండి రావడంతో ఇక లాభం లేదని నేరుగా జిల్లా కలెక్టర్‌ను ఫోన్ ద్వారా న్యాయమూర్తి సంప్రదించారు. సాక్షాత్తు న్యాయమూర్తి ఒక కేసు విషయంలో నేరుగా సంప్రదించడంతో సబ్జెక్ట్ మేటర్‌లోని సీరియస్‌నెస్‌ను అర్థం చేసుకున్న జిల్లా కలెక్టర్ కొంత గడువు ఇస్తే.. ఈ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని న్యాయమూర్తికి తెలిపారు. వెంటనే సంబంధిత శాఖలను సమన్వయపరిచి నిరుపయోగంగా పడి ఉన్న కోట్ల రూపాయలు విలువైన వాహనాలను లబ్ధిదారులకు అందించాలని న్యాయమూర్తి సూచించారు. పత్రికలో వచ్చిన వార్తకు న్యాయమూర్తి ఇలా స్పందించడం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారి. గతంలో న్యాయమూర్తులు చంద్రకుమార్, షేక్ ఇస్మాయిల్, రామ్ గోపాల్ తదితరులు పత్రికల్లో వార్తలు చూసి జిల్లా జైలుకు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు ఆకస్మిక తనిఖీలకు వెళ్లి అక్కడి పరిస్థితులను చక్కదిద్దేవారు. మళ్లీ ఇన్నాళ్లకు ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ సుమోటోగా తీసుకున్న ఫిర్యాదు పలువురిని ఆకర్షించింది. జిల్లా అధికారుల్లో కొంత చలనం మొదలైంది. కాగా మరో 15 రోజుల్లో ఈ సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం దొరికి లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి వాహనాలను అప్పగిస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా 2019 నుండి మూలపడివున్న ఈ వాహనాలు కొంత తుప్పుపట్టాయి. నిర్జన ప్రదేశం కావడంతో కొన్ని వాహనాల విడిభాగాలు మాయమయ్యాయి.

### ఈ వాహనాలు మావి కావు : మున్సిపల్ కమిషనర్ నందన్

విశ్వసనీయ సమాచారం మేరకు మునిసిపల్ కమిషనర్ నందన్ ఈ వాహనాలతో మునిసిపాలిటీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారని తెలిసింది. ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆధీనంలో ఈ వాహనాలు ఉన్నాయని 2019లో వీటిని సంబంధిత లబ్ధిదారులకు సబ్సిడీతో అందించాలని నిర్ణయించారని, ఈలోగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం అనంతరం ప్రభుత్వం మారడంతో ఈ వాహనాలు 'అలా' ఉండిపోయాయని కమిషనర్ పేర్కొన్నట్లు సమాచారం. ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి కూడా కమిషనర్ లేఖ రాసినట్లు తెలిసింది.

## వక్ఫ్ ఆస్తులను కాపాడటం ఎంత ధర్మమో.. వాటి ద్వారా ఆదాయాన్ని పెంచడం కూడా అంతే ధర్మం

*(మొదటి పేజీ తరువాయి)*

పలు భూములు ఆక్రమణకు గురయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి ఫరూక్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పరిరక్షణ చేపడుతున్నామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించి వాటి ద్వారా ఆదాయాన్ని పెంచి పేద ముస్లింల అభివృద్ధికి ఉపయోగిస్తామని తెలిపారు. వనరులను ఉపయోగించి ఆదాయాన్ని పెంచి పేద ముస్లింల అభ్యున్నతికి కృషి చేయాలని ముస్లిం సమాజ అభివృద్ధికి తోడ్పడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందరూ భాగస్వాములు కావాలన్నారు. వక్ఫ్‌భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. నెల్లూరులోని 13.30 ఎకరాల వక్ఫ్ భూమిని ప్రభుత్వ సహకారంతో సర్వే చేయించామని, దాదాపు 13 ఎకరాల భూమి అలానే ఉందని, అక్కడక్కడ కొద్దిగా ఆక్రమణకు గురైందని, దానిని ఏం చేయాలో ఆలోచిస్తామని తెలిపారు. ప్రస్తుతం 13 ఎకరాలను కేవలం జంగిల్ క్లియర్ చేసి ప్రహరీ గోడ నిర్మిస్తున్నామని, ఈ స్థలంలో ఎలా అభివృద్ధి చేయాలో స్థానిక కలెక్టర్ ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలతో చర్చించి నిర్ణయం



తీసుకుంటామన్నారు. దేవుడి ఆస్తులను అందరూ చౌకగా కోరుకుంటారని దేవుడి ఆస్తుల ను ప్రీమియంగా తీసుకోవా లని అప్పుడే దేవుడి అనుగ్ర హం కూడా ఉంటుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కమర్షియల్ ప్రాపర్టీస్‌ని చౌకగా ఇవ్వకూడదని ఆదా యాన్ని పెంచి ముస్లిం సమాజానికి ఉపయోగపడాలని ముతవల్లీలకు సూచించారు. ఆదాయం పెంచకపోతే సంపద సృష్టించకపోతే సమాజం ఎలా బాగుపడుతుందని ఉన్న ఆస్తులను ఇలా వైరాగ్యంగా వదిలేస్తే సమాజం ఎలా బాగుపడుతుందని అన్నారు. వక్ఫ్ ఆస్తులను కాపాడటం ఎంత ధర్మమో, వాటి ద్వారా ఆదాయాన్ని పెంచడం కూడా అంతే ధర్మమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28 ప్రదేశాల్లో తాలిం ఏ హునర్ పేరుతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ప్రారంభించబోతున్నామని, నవంబర్ 11న చంద్రబాబుచే వాటిని వర్చువల్‌గా ప్రారంభిస్తామని తెలిపారు. గతంలో లేని విధంగా వక్ఫ్‌బోర్డు భూములకు ఆన్లైన్ అక్షన్ వేశామన్నారు. తాను ఒక బోర్డ్ చైర్మన్ అయ్యాక, ఆదాయాన్ని రెండింతలు పెంచానని తెలిపారు. 13 ఎకరాల్లో పని ప్రారంభించేటప్పుడే అధికారు లు ప్రణాళికను తెలిపారని అన్నారు. 13 ఎకరాల భూమి గుంటలు గుంటలుగా ఉందని, గుంతలను పూడుస్తామని తెలిపారు. రాబోవు మార్చి నుంచి వక్ఫ్ బోర్డు తరుపున 15 కోట్ల రూపాయల ఖర్చుతో 500 మందికి ఉచిత ఇంటర్మీడియట్ విద్య అందించబోతున్నామన్నారు. ఢిల్లీలోని ఐఏఎస్ అకాడమీలను పరిశీలించానని, రాబోవు రోజుల్లో ముస్లిం విద్యార్థులకు ఉచిత ఐఏఎస్ కోచింగ్ అందిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పలు వక్ఫ్ఆస్తులను కాపాడేందుకు సీనియర్ లాయర్లను పెట్టి సిట్టింగ్‌కు 5 లక్షల ఖర్చు పెట్టి పోరాడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ ముస్లిం నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ ఉప రాష్ట్రపతిని కలిసిన కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వెంకటాచలం మండలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

## రీసైక్లింగ్ యూనిట్‌ల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి

*(మొదటి పేజీ తరువాయి)*

తొలగిస్తున్నట్లు చెప్పారు. ఈ చెత్త నుంచి ఐరన్, ప్లాస్టిక్, పేపర్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వేరు చేసి రీసైక్లింగ్ ప్లాంట్ల ద్వారా తిరిగి వినియోగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. జిల్లాలో పరిశ్రమలశాఖ, పర్యావరణశాఖ, మున్సిపల్ కార్పొరేషన్, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పారిశ్రామికవేత్తలకు అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జిల్లాలోని పారిశ్రామిక వేత్తలందరూ స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. తొలుత పరిశ్రమల శాఖ ద్వారా పారిశ్రామికవేత్తలకు రీసైక్లింగ్ యూనిట్లు, బయోడిగ్రేడబుల్ ప్లాంట్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ పరిశ్రమల ఏర్పాటుకు అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను ఇండస్ట్రీస్ జీఎం మారుతీప్రసాద్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం పలువురు పారిశ్రామికవేత్తలు రీసైక్లింగ్ యూనిట్ల స్థాపనపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వైఓ.నందన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ అశోక్‌కుమార్, పరిశ్రమలశాఖ అధికారులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ టిడ్కో ఇల్లు

### కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ టిడ్కో గృహాల మంజూరు అంశంపై హౌసింగ్ విభాగం అధికారులతో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. టిడ్కో గృహాలలో నివాసం ఉంటున్న లబ్ధిదారుల సంఖ్య, నూతనంగా నిర్మించిన గృహాలు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని వెంకటేశ్వరపురం, అల్లీపురం కల్లూరుపల్లి, కొండ్లపూడి, అక్కచెరువుపాడు ప్రాంతాలలో నిర్మాణ పనులను పూర్తి చేసుకున్న అన్ని కేటగిరీలలోని టిడ్కో గృహాలను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసేందుకు చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అర్హులైన లబ్ధిదారులందరికీ 300 చ.అ వైశాల్యం గల టిడ్కో గృహాలను అందించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. కేటగిరి రెండు మూడు విభాగాలలోని 360, 430 చదరపు అడుగుల గృహాలను రూ.3.4 లక్షలు, 4.10 లక్షల మొత్తాలకు లబ్ధిదారులకు మంజూరు చేసేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. టిడ్కో గృహాలకు తాగునీరు, రోడ్లు, విద్యుత్ వీధి దీపాలు, పచ్చదనం, మొక్కల పెంపకం, రవాణా సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలను కల్పించి ప్రజలకు ఏలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, టిపిఆర్ఓ వాసు బాబు, వార్డు కో ఆర్డినేటర్లు, హౌసింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన కౌన్సిలర్లు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ పట్టణంలోని కౌన్సిలర్లు బుధవారం మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు, ఆత్మకూరు చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, మొలబంటి రాజశేఖర్, మహబూబ్ బాషా, కొప్పోలు రమాదేవి, శివకోటరెడ్డి టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్ర రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని కమిషనర్ గంగా ప్రసాద్‌ని ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ గారిచే కేక్ కట్ చేయించి ఆయనను శాలువా, పుష్ప గుచ్ఛంతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. కమిషనర్ గంగ ప్రసాద్‌ను ఘనంగా సన్మానించిన అనంతరం వీరు మాట్లాడుతూ.. ఆత్మకూరు పట్టణాన్ని స్వచ్ఛంధ్ర ఉత్తమ మున్సిపాలిటీగా ఎంపిక అయ్యి రాష్ట్రస్థాయిలో నిలవడం తమకి ఎంతో గర్వకారణంగా ఉందని మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో అన్ని విభాగాల మున్సిపాలిటీ కార్మికులు కార్యాలయ సిబ్బంది ప్రతి ఒక్కరి కృషి వల్ల ఈ అవార్డు రావడంపై పట్టణ కౌన్సిలర్లతోపాటు ప్రజలందరూ కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నట్టు తెలిపారు. ఆత్మకూరుకు ఈ అవార్డు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఆత్మకూరు అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరించిన తమనేత మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని కౌన్సిలర్లు తెలిపారు. తనను సన్మానించిన కౌన్సిలర్లకు ప్రతి ఒక్కరికి మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

# చెత్త రహిత నగరంగా నెల్లూరు..

## 14వ డివిజన్‌లో పర్యటించి పారి శుద్ధ్య పనులను పరిశీలించిన వీబీఆర్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరాన్ని చెత్తరహిత దోమల రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. ఒకరోజు ఒకవీధి పరిశుభ్రం కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలోని స్థానిక 14 డివిజన్లో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమం పనులను వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పరిశీలించారు. 16 డివిజన్ కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి, 15 డివిజన్ టిడిపి నాయకులు గణేశం వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులతో కలిసి 14 డివిజన్లో వేమిరెడ్డి పర్యటించారు.ఒకరోజు ఒక వీధి పరిశుభ్ర కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించి చాలా చక్కగా చేస్తున్నారని, రోడ్డు మీద ఉన్న గడ్డిని తొలగించడం, బ్లీచింగ్ చెల్లించడం, దోమల నివారణకు పాగింగ్ చేయించడం, పవర్ స్ప్రేతో మందుని పిచికారి చేయించడం, కాలువల్లో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ వేయడం స్తంభాల చుట్టూ చెట్ల చెట్టు మట్టిని తొలగించడం, ట్రాన్స్ఫార్మ్స్ దగ్గర ఉన్న మట్టిని గాని మళ్ల చెట్లను గాని కరెంట్ ఆఫిక్లీన్ చేయడం, చాలా చక్కగా చేస్తున్నారని ప్రతి ఒక్కరు కార్పొరేటర్ కర్తం ప్రతాపరెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఈ విధంగా చేయాలని వేమిరెడ్డి సూచించారు. నెల్లూరు నగరాన్ని దోమలేని నగరంగా చేయాలంటే ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజలు కూడా బాధ్యత తీసుకోవాలని రోడ్డు మీద ఎక్కడా చెత్త వేయకుండా చూడాలని మీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులకు దూరంగా ఉంటారని వేమిరెడ్డి అన్నారు. మంత్రి నారాయణ నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేస్తున్నా రని అలాగే నెల్లూరు నగరాన్ని దోమల రహిత నగరంగా తీర్చిదిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడ్వైజర్ ప్రతాప్‌రెడ్డి నగరపాలక సంస్థ శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ సెక్రటరీలు వర్షిత రాణి, కావ్యాలు పాల్గొన్నారు.

# హరిత వృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞానం



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** స్థానిక పొదలకూరు రోడ్డులోని హరిత వృద్ధుల ఆశ్రమంలో బుధ వారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేసింది ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి వృద్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తల్లిదండ్రులను కుటుంబంలోని ఇతర వయోవృద్ధులను వృద్యాప్యంలో నిర్లక్ష్యం చేయడం చాలా ఘోరమైన విషయం అని పేర్కొన్నారు బిడ్డలను పెంచి విద్యాబుద్ధులను చెప్పించి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధులను నిర్లక్ష్యం చేయరాదని, వీరి పట్ల చాలామంది నిర్లక్ష్యం చేస్తున్నారని న్యాయమూర్తి ఆవేదన చెందారు. కొంత మంది వారిని ఇంటి నుండి బయటకు గెంటి వేయడం జరుగుతుందని వృద్ధాప్యంలో ఇలాంటి వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజెన్ల పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చిందని న్యాయమూర్తి పేర్కొన్నారు తల్లిదండ్రుల పోషణ భారం వారి బిడ్డలు మనుమలు, మనుమరాలు లేదా వారి నుండి ఆస్తులను పొందే అవకాశం ఉన్న బంధువులందరిది అని తెలిపారు. వారికి అందుతున్న భోజనం వసతులు వసతి గృహం బాత్రూమ్స్ వైద్య సదుపాయం గురించి అన్ని విషయాలు వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ నిర్వాహకులు నరేష్ హరితల పని తీరును న్యాయమూర్తి మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ హరిత వృద్ధుల ఆశ్రమం మేనేజ్మెంట్ వారు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఇందుపూర్ అచ్యుత శంకర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు శ్రీ వేదగిరి నరసింహస్వామి దేవస్థాన చైర్మన్‌గా పొట్టే పాలెం గ్రామానికి చెందిన ఇందుపూరు అచ్యుత శంకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. బుధవారం నరసింహ కొండ దేవస్థానంలో ఆలయ ఈవో వేమూరు గోపి కమిటీ చైర్మన్ తో పాటు కమిటీ సభ్యుల చేత అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించి సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ అచ్యుత శంకర్‌రెడ్డి మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులతోపాటు పామూరు సుధాకర్ రెడ్డి, మాజీ చైర్మన్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు అర్బన్, రూరల్ పరిధిలో బుధవారం 9వ డివిజన్ నజీర్ తోట అంగన్వాడీ కేంద్రంలో నెల్లూరు అర్బన్, రూరల్ ఐసీడీఎస్ సీడీపీఓ టి.అరుణ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాలు వార్షికోత్సవాలు, హ్యాండ్ వాష్, అపార్ ఐడీలు గురించి, గర్భవతులు మంచి బలమైన ఆహారం తీసుకోవలసిన ఆకుకూరలో పండ్లు కూరగాయలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే కాన్పు సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డెలివరీ అయిన ఒక గంట లోపల తల్లిపాలు బిడ్డకు పట్టించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ వి.శకుంతల, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కుల వివక్ష పోరాట సమితి ఆత్మకూరు శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరులో బుధవారం ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద 27వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా నాయకులు ఆత్మకూరు నాగయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ గావించారు. పార్టీ విధానాన్ని కీర్తిస్తూ నినాదాలు చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని కాపాడవలసిన వ్యక్తులే దళితులపై దాడులు నిర్వహిస్తున్నారని అందుకు ఉదాహరణ నిన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని గుర్తు చేస్తూ ఈ దాడి దేశ న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా వారు తెలిపారు. ఈ దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నాగయ్యతో పాటు సిపిఎం పార్టీ నాగేంద్ర, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు నాగయ్య, ఆత్మకూర్ పట్టణ కార్యదర్శి మహేష్, కాంగ్రెస్ పార్టీ నేత నాగరాజు, కేవీపీఎస్ సభ్యులు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం బస్టాండ్ ప్రాంతంలో కరపత్రాలను పంపిణీ చేశారు.

# నిరుపేదల భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : ఆనం

- లబ్ధిదారులతో కలిసి రూరల్ మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేత
- తప్పుడు నివేదిక ఇచ్చిన సజ్జాపురం వీఆర్ఓపై తగు చర్యలు తీసుకోవాలి





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సజ్జాపురం గ్రామానికి చెందిన నిరుపేదలకు ప్రభుత్వం వారు ఇచ్చిన భూమిని కబ్జా చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి నెల్లూరు రూరల్ మండలం రెవెన్యూ అధికారి కార్యాలయంలో ఎంఆర్ఓ కృష్ణప్రసాద్‌కి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండలంలోని సజ్జాపురం గ్రామంలో 2012 సంవత్సరంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదగా నిరుపేదలకు 35 సెంట్లు లెక్కన ప్రజలకు పంచారు. అప్పటి నుండి నిరుపేదలు భూమి సాగు చేసుకుంటూ జీవనాధారం కొనసాగిస్తున్నారు. అయితే గ్రామంలో కొంత మంది వ్యక్తులు ఈ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తూ నిరుపేద ప్రజలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. భూమి లబ్ధిదారులు భూ కబ్జాదారులపై రెవెన్యూ అధికారులకు, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించగా సజ్జాపురం గ్రామ వీఆర్ఓ లబ్ధిదారులను విచారణ చేయకుండా.. వేరే వ్యక్తులను ఫోటోలు తీసి ఉన్నత అధికారులకు విచారణ చేసినట్లుగా నివేదిక ఇచ్చారు. ఈ తప్పుడు విచారణ చేసిన సజ్జాపురం వీఆర్ఓపై తగు చర్యలు తీసుకోవాలని ఆనం విజయ కుమార్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైసిపి రూరల్ మండల అధ్యక్షుడు రాంప్రసాద్ రెడ్డి, సజ్జాపురం గ్రామ భూమి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# 10న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

## ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఈనెల 10వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున, వారి పర్యటనను విజయవంతం చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. వెంకటాచలం మండలంలోని ఈదగాలి గ్రామంలోని విస్వసముద్ర బయో ఇధనాల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రానున్న దృష్ట్యా, ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లా ఎస్పీ అనితా వేజెండ్లతో కలసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈదురు బిట్ 2 గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడి నుండి నంద గోకులం లైఫ్ స్కూల్, గోశాల, విస్వసముద్ర బయో ఇధనాల్ ప్లాంట్ ప్రాంతాలను పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయవలసిందిగా పోలీస్ అధికారులకు సూచించారు. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా, భాధ్యతతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనూష, డిటిసి చందర్, ఆర్ అండ్ బి, విద్యుత్ ఎస్ఈలు గంగాధర్, రాఘవేందర్, తదితర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కల్లు సాయి కిరణ్‌కు వీఎస్‌యూ డాక్టరేట్



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** అనంతపురం జిల్లా నార్పల గ్రామానికి చెందిన కల్లు సాయి కిరణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక పరిశ్రమ ఆర్థిక ప్రభావంపై చేసిన పరిశోధన విజయవంతంగా పూర్తి చేసి, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం డాక్టరేట్ పొందారు. పర్యాటక శాఖ విభాగానికి చెందిన డాక్టర్ కోట నీలా మణికంఠ పర్యవేక్షణలో సాయి కిరణ్ చేసిన ఈ పరిశోధనకు విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## వైద్య విద్యార్థులకు స్టెత్‌లు బహుకరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఈ సంవత్సరం మెడిసిన్ సీటు సాధించిన సీతారామపురం ఉపాధ్యాయుడు అన్నంగి ప్రసాద్ కుమారుడు అన్నంగి వెంకట సాయి లోకేష్ (ప్రథమ ఎంబీబీఎస్, ఏసీస్సార్ మెడికల్ కాలేజీ నెల్లూరు), థర్డ్ ఎంబీబీఎస్ చదువుతున్న ఆయన బావ గ కుమార్తె పడుచూరి స్వేతలు మర్యాద పూర్వకంగా డెల్టా హాస్పెటల్ ఎండి, ప్రముఖ పల్మోనోలాజిస్ట్ డాక్టర్ పోకలరవి గారిని కలిశారు. డాక్టర్ రవి ఆ విద్యార్థులకు మంచి సూచనలను అందించారు. ఈ సందర్భంగా పిల్లలను స్టెతస్కోపులు బహుకరించి సత్కరించారు. తమ పిల్లలకు మంచి సూచనలను అందించి సత్కరించిన డాక్టర్‌కి ఈ కార్యక్రమంలో ఏపి కాట్వా రాష్ట ఉపాధ్యక్షుడు, బిఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి కమతం సుబ్బారావుకి ధన్యవాదాలు, కృతజ్ఞతలని అన్నంగి ప్రసాద్ పేర్కొన్నారు.

## కావలి రైల్వేస్టేషన్లో లిఫ్ట్ ప్రారంభం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో రైల్వేలో ప్రయాణించాలంటే వృద్ధులు అనారోగ్యంతో బాధపడుతున్న వారు చాలా కష్టపరిస్తి అయినది. అయితే వారి కల నేడు ఫలించింది, బుధవారం రైల్వే అధికారులు వచ్చి ఈ లిఫ్టి ప్రారంభోత్సవం చేశారు. అయితే కొన్ని సూక్ష్మ లోపాల ఉన్నందువలన వలన ప్రజలకు ప్రమాదం లేకుండా ఆపివేయడం జరిగింది. అయితే మరల రెండు రోజుల్లో పూర్తిచేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకొస్తామని రైల్వే ఉన్నత అధికారులు తెలిపారు. ఎల్డర్ క్లబ్ ఆధ్వర్యంలో రైల్వే డిఆర్ఎంకి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతి ఇంటికి జీఎస్‌టీ 2.0 ఫలాలు అందాలి : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఎస్‌టీ 2.0 సంస్కరణలు దేశాభివృద్ధికి బాటలు వేస్తాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జీఎస్‌టీ సంస్కరణలతో ప్రతి ఇంట్లో దీపావలి కాంతులు వెల్లివిరుస్తున్నాయని పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన జీఎస్‌టీ 2.0 అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీఎస్‌టీ తగ్గింపుతో ప్రజలకు, వ్యాపారులకు కలిగే మేలును ఆయన వివరించారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి.. జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా 'వుయ్ సపోర్ట్ జీఎస్‌టీ' అనే బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు ఆదేశాలతో జీఎస్టీ పై ప్రచారం చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న కీలక సమయంలో కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించేలా జీఎస్‌టీ సంస్కరణలు చేపట్టిందన్నారు. ఈ విషయంలో ప్రధాని మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం జీఎస్‌టీపై దాదాపు 500 సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. జీఎస్‌టీ 2.0పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జీఎస్‌టీ అంశంపై ఈ నెల 16న ప్రధాని నరేంద్రమోడీ కర్నూలులో పర్యటిస్తున్నట్లు వెల్లడించారు. జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. తమ ఆహ్వానం మేరకు అడిగిన వెంటనే జీఎస్‌టీ 2.0 అవగాహన కార్యక్రమానికి హాజరైన




ఎంపీ వేమిరెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్, ప్రోగ్రాం కన్వీనర్ కృష్ణమోహన్, మదీన వాచ్ అధినేత ఇంతియాజ్, ఏసీసీ రాష్ట్ర అధ్యక్షులు రంగయ్యనాయుడు, నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం : సీఐ శివరామకృష్ణారెడ్డి

## మాద్యక ద్రవ్యాలు, ఈవ్ టీచింగ్, పై విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో అవగాహన

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణారెడ్డి, ఎస్ఐ హనీఫ్ అన్నారు. బుధ వారం పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో మాదకద్రవ్యాల నివారణ, ఈవ్‌టీచింగ్–ర్యాగింగ్‌పై పొదలకూరు ఎస్ఐ హనీఫ్‌తో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శివరామకృష్ణరెడ్డి, ఎస్ఐ హనీఫ్‌లు మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవి ష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయా లన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించ డానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని 112 లేదా సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ అనేవి నేరమని, ఎవరైనా తోటి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలుంటాయని భవిష్యత్తు కోల్పోతారని తెలిపారు. సమస్యలు




ఎదురైనప్పుడు యువత ధైర్యంతో ఎదుర్కొవాలే తప్ప ఆత్మహత్య అనేది సమస్యలకు పరిష్కారం కాదన్నారు. కళాశాలలు, ఆలయాలు, ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిది అన్నారు. గ్రామాల్లో ప్రవేశ ద్వారం, ఆలయాల వద్ద గ్రామానికి వెలుపలకు వెళ్లే మార్గంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను నియంత్రించగల్గుతున్నామన్నా రు. అలాగే మోటార్ వెహికల్ చట్టంపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వేధింపులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనవసర లింకులు షేర్ చేయకూడ దని, తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, లోన్ యాప్‌లు, ఇన్వెస్ట్మెంట్లు, ఏపీకే ఫైల్స్, బెట్టింగ్ యాప్స్ లాంటి వాటితో మోసపోకూడదని విద్యా ర్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ ఏ.సుబ్బారావు, జీఎన్ రెడ్డి, అకడమిక్ డీన్ చల్లా వెంకటకృష్ణ, జూనియర్ కాలేజ్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది సౌమ్య, మోహన్, రవితేజ, రసూల్ పాల్గొన్నారు.

# ఎస్‌ఈఐఎల్ ఎనర్జీకి గోల్డెన్ పీకాక్ అవార్డు



## ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సిఈఓ జన మేజయ మహాపాత్ర

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఈ సంవత్సరంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 'గోల్డెన్ పీకాక్ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ జాతిగా నిలిచింది. ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రకటించిన ఈ అవార్డుకార్పొరేట్ పాలన యొక్క అత్యున్నత ప్రమాణాలను నిలబెట్టడానికి ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ యొక్క నిబద్ధతను సూచిస్తుందని ప్రాజెక్ట్ అధికా రులు బుధవారం తెలిపారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ స్థాపించిన గోల్డెన్ పీకాక్ అవార్డులు, కార్పొరేట్ పాలన, స్థిరత్వం, వ్యాపార పనితీరులో అత్యుత్తమతకు ఒక ప్రమాణమన్నారు. ఈ గుర్తింపు ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ విశ్వసనీయత, పారదర్శకత, వాటాదారుల విలువ కోసం నిరంతరాయంగా కృషి చేయడానికి నిదర్శనమని తెలియజేశారు. ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జనమేజయ మహాపాత్ర మాట్లాడారు. పారదర్శకత, జవాబుదారీతనం, బాధ్యతాయుతమైన వ్యాపార పద్ధతుల విధానాల పట్ల అంకితభావాన్ని గుర్తించే ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ గుర్తింపు కార్పొరేట్ పాలన, స్థిరత్వంలో శ్రేష్ఠత యొక్క సరిహద్దులను ముందుకు తీసుకెళ్లడానికి మమ్మల్ని ఉత్సాహాన్నిస్తుందని సీఈఓ అన్నారు. వాటాదారులతోపాటు దేశం యొక్క వృద్ధి, శ్రేయ స్సుకు దోహదపడుతుందని సీఈవో తెలిపారు. ఎవడు వచ్చే నెల నాలుగో తేదీన లండన్‌లో జరిగే ఐఓడి యొక్క 2025 వవార్షిక గ్లోబల్ కన్వెన్షన్ ఆన్ కార్పొరేట్ గవర్నెన్స్ అండ్ సస్టైనబిలిటీలో గోల్డెన్ పీకాక్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కి ప్రధానం చేయమన్నారు.

# డీబీఎస్ కళాశాలలో జీఎస్టీ 2.0పై అవగాహన

**కావలి, మేజిన్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక డీబీఎస్ కళాశాలలో బుధవారం డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు డీబీఎస్ కళాశాలలో బుధవారం విద్యార్థిని, విద్యార్థులకు పోటీలను నిర్వహించారు డీబీఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీవీ రావు పాలిటెక్నికల్ ప్రిన్సిపల్ ఆర్వి రమణయ్య కళాశాల కరస్పాం డెంట్ దాంశెట్టి సుధీర్ నాయుడు కళాశాల సెక్రెటరీ డాక్టర్ బాల సురేష్ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్ అనే కార్యక్రమం పై రాష్ట్రస్థాయిలో ప్రజలకు వ్యాపారులకు అవగాహన కలిగించేందుకు విద్యార్థిని విద్యా ర్థుల ద్వారా నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన కలిగి అవేర్నెస్ పెరుగుతుందని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో మొదటి బహుమతి శివ దీప్తి రెండో బహుమతి వైష్ణవి మూడో బహుమతి ప్రజ్వల పాలిటెక్నికల్




విభాగంలో మొదటి బహుమతి సంధ్య రెండో బహుమతి పవన్ సాయి మూడవ బహుమతి చేతన్ గెలుపొందారు. బహుమతులు కళాశాల కరస్పాండెంట్ దాంశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల సెక్రెటరీ రామిశెట్టి సురేష్ బాబు వారికి అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏఓ రమేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్కుమార్, అన్ని విభాగాల సంబంధించిన హెచ్వోడీలు, విద్యా ర్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర కీలకం

● ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నూతన ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని, వారి కర్తవ్యనిష్ఠ, బోధన పట్ల అంకితభావం విద్యార్థుల భవిష్యత్తును మార్చగలదని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు నిబద్ధతతో పనిచేస్తేనే విద్యారంగం మరింత బలోపేతం అవుతుంది, దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది అని అన్నారు. విద్యార్థుల భవితను ఉజ్వలంగా తీర్చిదిద్దే దిశగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ముమ్మరంగా సభ్యత్వాలు నమోదు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలో ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ గెజిటెడ్ కార్యవర్గ సభ్యత్వ నమోదు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఏపీ ఎన్‌జీజీఓ తాలూకా అధ్యక్షులు వెలుగోటి మధు ఆధ్వర్యంలో కలిగిరి కొండాపురం వింజమూరు మండలాలలో గవర్న మెంట్ ఉద్యోగస్తులు సభ్యత్వ నమోదు జరుగుతున్నది. మంగళవారం మండలంలోని చాకలకొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సభ్యత్వాలను నమోదు చేశారు. నవంబర్లో ఏపీ ఎన్‌జీజీఓ కార్యవర్గం ఎంపిక జరుగుతుందన్నారు. గవర్నమెంట్ ఉద్యోగుల సమస్యలు, వారి శ్రేయస్సు కొరకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి సమస్యలనుతీసుకెళ్లే ఏకైక ఉద్యోగుల సమాఖ్య ఏపీఎన్‌జీజీఓ నేఅన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీవో కార్యవర్గం సభ్యులు జనరల్ సెక్రెటరీ నరసయ్య ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం

# రూరల్ అధ్యక్షుడుగా రాంబాబు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రూరల్ అధ్యక్షుడిగా బాలు రాంబాబును నియమిస్తున్నట్లు, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య తెలిపారు. బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్టు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రూరల్ అధ్యక్షునిగా నియమించిన సందర్భంగా నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. సంఘం అభివృద్ధికి, బీసీల సంక్షేమానికి ఆయన కృషి చేయాలని కోరారు. రూరల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కమిటీలు, టౌన్ పరిధిలో ప్రతి డివిజన్‌లో, డివిజన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన బీసీలకు కార్పొరేషన్ రుణాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే దేశంలోనే ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలని కోరారు. ఈ సమావేశంలో టి.బాబు రెడ్డి, ఐ.రమేష్, వి.శ్రీనివాసులు, కే.దయాకర్, కె.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జీఎస్టీ 2.0 అవగాహన : అసిస్టెంట్ కమిషనర్




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక పుల్లారెడ్డి నగర్‌లో శ్రీ వశిష్ట జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థిని విద్యార్థులకు జీఎస్టీ వస్తు సేవల పన్ను 2.0 వ్యవస్థ పై అవగాహన కల్పించేందుకు ముఖ్యఅతిథిగా హాజరైన అసిస్టెంట్ కమిషనర్ వరప్రసాద్ రావు. అనంతరం వారు మాట్లాడుతూ.. సూపర్ జీఎస్టి మరి సూపర్ సేవింగ్ అనే అంశాలపై జీఎస్టి 28శాతం నుండి 18శాతం వరకు తగ్గించారు. అంటే సుమారు 10శాతం ప్రజలకు ఆదాయకంగా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. అలాగే ఇంకొక టారిఫ్ ను కూడా ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని,అలాగే ఒక షాపుకి మనం కొనుగోలుకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా పాత జీఎస్టి నా కొత్త జీఎస్టీ 2.0 అనే విషయంపై మీరు అవగాహన కల్పించుకొని వ్యాపారస్తులను ప్రశ్నించాలని, యేమైనా పొరపాట్లు ఉన్నట్లు గ్రహిస్తే మా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు అందిస్తే వ్యాపారస్తులపై లేదా ఇతరులపై చర్యలు తీసుకున్నందుకు మేము సిద్ధంగా ఉన్నామని, ప్రతి విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలని, ప్రతి ఒక్కరు ఈ జీఎస్టీ2.0పై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు లెక్చరర్స్ కూడా పాల్గొన్నారు.

# పోషకాహారం ఆరోగ్యవంతమైన సమాజం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పోషకాహారమే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ టీ తేజస్విని పేర్కొన్నారు. బుధవారం పంచాయతీ పరిధిలోని పైదవ సచివాలయ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులను బాలింతలను ఉద్దేశించి ఐసిడిఎస్ సూపర్వైజర్ తేజస్విని మాట్లాడుతూ.. పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. గర్భంలో శిశు ఎదుగుదల నుంచి శిశు జన్మించేంతవరకు ఆ తర్వాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో ఆరోగ్యంకు మేలు చేకూరుతుందన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తవు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. చిన్నారులు గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తున్నామన్నారు. అయినప్పటికీ రోజువారి కూలీలుగా పనిచేసే కుటుంబాలు పోషణ విషయంలో తగినంత శ్రద్ధ చూపడం లేదన్నారు. ఇటువంటి కుటుంబాలకు పోషక మాసోత్సవాలలో పోషకాహారం అందించడమే లక్ష్యం అన్నారు. అలాగే పోషకాహార లోపంతో ఉన్న గర్భిణీలు బాలింతలను గుర్తించి పౌష్టికాహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. బాలామృతం బాలమృతం ప్లస్ అందించే రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వైద్యులకు చూపించి వారు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పిల్లలకు ఆటపాటలు మాతృ పోషణ తక్కువ బరువు ఎంతో పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లల వద్దకు వెళ్లడం కిశోర బాలికలకు ఆరోగ్య సూచనలు మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మౌనిక శిరీష శారద సంపద లక్ష్మి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు అర్బన్, రూరల్ ప్రాజెక్టు పరిధిలోని బుధవారం వెంగల్ రావు నగర్ సెక్టర్ పరిధిలోని పాత పోలీస్ లైన్ అంగన్వాడీ కేంద్రంలో నెల్లూరు అర్బన్, రూరల్ ఐసీడీఎస్ సూపర్వైజర్ ఏ.రాజేశ్వరి ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాలు వార్షికోత్సవాలు, హ్యాండ్ వాష్, అపార్ ఐడీలు గురించి, గర్భవతులు మంచి బలమైన ఆహారం తీసుకోవలసిన ఆకుకూరలో పండ్లు కూరగాయలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే కాన్పు సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డెలివరీ అయిన ఒక గంట లోపల తల్లిపాలు బిడ్డకు పట్టించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఏ ఎన్ఎం, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన వారిని అరెస్టు చేయాలి : దళిత గిరిజన సంఘ నేతలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం చెంచులక్ష్మి పురం గ్రామం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలని గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కావలి డీఎస్పీ, కావలి రూరల్ సీఐకి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ శుద్ధిచేసి ఆయన మాట్లాడుతూ.. ఈ చర్యకు పాల్పడ్డ వారిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘాల జేఏసీ నాయకులు తుమ్మ మస్తాన్, చల్లా మాధవి, సముద్రాల దావీదు, షేక్ సంధాని, గురునాథం రవి, షేక్ రజియా, యోహాన్, ప్రభాకర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## 37వ డివిజన్‌లో పర్యటించిన కమిషనర్ నందన్




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 37వ డివిజన్ రామ్ నగర్ ప్రాంతం జీఎస్టీ రోడ్డులో నూతనంగా నిర్మించిన డ్రైను కాలువలను బుధవారం తనిఖీ చేశారు. డ్రైను కాలువల నిర్మాణ దశలోని క్యూరింగ్ ప్రక్రియ పనులను పూర్తి చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. డ్రైను కాలువలను దాటి మెట్లు, ర్యాంపులు తదితర ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టకుండా సంబంధిత అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పర్యవేక్షించాలని ఆదేశించారు. రోడ్డు ఆక్రమణలకు పాల్పడిన నిర్మాణాలను, దుకాణాలను తప్పనిసరిగా తొలగించి వేయాలని కమిషనర్ ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో డ్రైను కాలువల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రధాన మురుగు కాలువలకు అనుసంధానం చేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉత్తర క్రియలకు హాజరైన మేకపాటి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి వ్యవసాయ సలహాదారుడు రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బిసి వ్యవసాయ విభాగ రాష్ట్ర కోఆర్డినేటర్ అయినా వింజమూరు వాసి కర్నాటి ప్రభాకర్‌రెడ్డి సతీమణి కర్నాటి అనురాధ దేవి ఉత్తరక్రియలకు బుధవారం వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరయ్యారు ఆయనతోపాటు విజయ డైరీ మాజీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ప్రభాకర్ రెడ్డిని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక నాయకులు జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి పల్లాల కొండారెడ్డి రామిరెడ్డి రాజారెడ్డి వైసిపి యూత్ వింగ్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి బోయెల్ల పద్మజారెడ్డి మలిరెడ్డి విజయ్ కుమార్‌రెడ్డి వై వెంకటేశ్వర రెడ్డి ఇతర వైసీపీ నాయకులు అభిమానులు హాజరయ్యారు.

## వాకింగ్‌కు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన యువకుడు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విడవలూరు మండలంలోని ఊటుకూరు గ్రామానికి చెందిన అల్లూరు శ్రీకాంత్ (వయసు 30 సం) చెన్నైలో ప్రైవేట్ కంపెనీలో చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. దసరా పండుగ సందర్భంగా భార్య శిరీషాతో కలిసి కసుమూరు గ్రామంలోని అత్తగారింటికి వచ్చాడు. అక్టోబర్ 7వ తేదీ ఉదయం వాకింగ్‌కు వెళ్లిన శ్రీకాంత్ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. అనంతరం ఆయన మృతదేహం కానుపూరు కాలువలో కనిపించింది. ఈత రాక కారణంగా ప్రమాదవశాత్తు కాలువలో పడి మునిగి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## నాణ్యతతోపాటు కాలుష్య నియంత్రణకూ ప్రాధాన్యం ఇవ్వాలి : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ప్రతి వస్తువు వినియోగదారులకు ఇబ్బంది లేకుండా నాణ్యత తో అందించబడాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమి రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ప్రమా ణాల దినోత్సవం సందర్భంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్), ఎఫ్ఎస్ఎంఈ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాండర్డ్స్ కాన్‌క్లేవ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ఉత్పత్తుల ప్రమా ణాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని, దగ్గు మందు ఘటనలో చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం దీనికి ఉదాహరణ అని అన్నారు. ఏ వస్తువు విషయంలోనూ ప్రమాణాలు తగ్గితే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. నకిలీ మద్యం కేసు వెలుగులోకి రాగానే ప్రభుత్వం వేగంగా స్పందించి, టీడీపీ నాయకులను సస్పెండ్ చేసి, నిందితులపై కఠినచర్యలు తీసుకు న్నట్లు గుర్తుచేశారు. 'ఇలాంటి స్పందన వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎప్పుడూ కనిపించలేదు' అని ఎద్దేవా చేశారు. పరిశ్రమలు విస్తృతంగా ఏర్పడు తున్నా వాటి వల్ల కలిగే కాలుష్యాన్ని నియంత్రిం చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పేదలు, గిరిజనులు ఎక్కువ కాలుష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేలటూరు ప్రజలను రక్షించేందుకు తాను 2019కి ముందే ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మాణం చేపట్టినప్పటికీ, వైసీపీ ప్రభుత్వం రాగానే ఆ పనులు నిలిచిపోయాయని చెప్పారు. పైనాపురం గిరిజన కాలనీల ప్రజలు, నెల్లూరు పరిధిలో రైసుమిల్లుల కాలుష్యంతో బాధపడు తున్నారని తెలిపారు. ప్రజలు వినియోగించే వస్తువుల విషయంలో ప్రమాణాలు పాటించడం ఎంత ముఖ్యమో, కాలుష్య నియంత్రణ కూడా అంతే ముఖ్యమని సూచించారు. ఇలాంటి వర్క్‌షాప్‌లు అవగాహన పెంపొం దించడంలో చాలా ఉపయో గకరమన్నారు. కార్యక్రమంలో ఏపీపీసీబీ చైర్మన్ పి.కృష్ణయ్య, కలెక్టర్ హిమాన్షు శుక్లా, విక్రమ సింహపురి యూని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచడమే పవన్ కళ్యాణ్ లక్ష్యం




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం కూడా అదే లక్ష్యంతో ప్రభుత్వ రాబడి తగ్గుతున్నప్పటికీ జీఎస్టి నితగ్గించి ప్రజలకు ఊరట కలిగించారు. జీఎస్టీ 2.0 వల్ల ఒక సగటు సామాన్య కుటుంబానికి 5వేల రూపాయలు నుంచి 20వేల రూపాయల వరకు పొదుపు చేసే అవకాశం ఉంటుంది. ఇది ప్రజా ప్రభుత్వం అనేదానికి ఇది మంచి ఉదాహరణ.. ఇటువంటి చారిత్రాత్మక సంస్కరణలు కూటమి ప్రభుత్వానికే సాధ్యం అనే విషయం ప్రతిగడపకు తెలియజేయాలి. ఈ సందర్భంగా కిషోర్ గునుకుల జనసేన మాట్లాడుతూ.. పార్టీలో నాకు బంధువులు ఎవరూ లేరు, స్నేహితులు లేరు, సిఫారసులు లేవు పార్టీకి కష్టపడే పని చేసే ప్రతి ఒక్కరూ కూడా ఆత్మీయులే.. పవన్ కళ్యాణ్ గారు నమ్మి ఇచ్చిన బాధ్యత కు న్యాయం చేస్తా జనసైనికుడికి అందుబాటులో ఉంటూ నామినేటెడ్ పదవుల్లో కానీ రాబోయి ఇన్‌చార్జ్ పదవుల విషయంలో అయితే కాని వ్యక్తిగత లబ్ధి కాకుండా పార్టీ ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే కేటాయిస్తాం. నిత్యం తెలిపే జిల్లా పర్యవేక్షకులు, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ గారికి సూచనలతో జరుగుతున్న చాయ్ విత్ జనసైనిక్స్ అనే కార్యక్రమం. నెల్లూరు సిటీ కుక్కలగుంట సెంటర్‌లో సరదాగా సాగింది. ప్రతాప్, శ్రీమంతుల కిషోర్, సిటీ పర్యవేక్షకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, కార్యాలయం జమీర్, బెల్లపు సుధా మాధవ్, సురేంద్ర పిల్లేల, మహేష్ శర్మ,పెంచల శర్మ, నరహరి, బాలు, శ్రీకాంత్, రాజేష్ జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### టపాసుల గోదాములు, తయారీ కేంద్రాలపై

## తనిఖీలు చేపట్టండి

- 48 గంటల్లోపు నివేదిక ఇవ్వాలని అగ్నిమాపకశాఖ అధికారులకు ఆదేశం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రానున్న దీపావళి పండుగ నేపథ్యం లో టపాసుల తయారీ కేంద్రాలు, గోదాములను వెంటనే తనిఖీ చేసి, 48 గంటల్లోగా పూర్తి నివేదికను సమర్పించాలని అగ్నిమాపకశాఖ అధికారులను కలెక్టర్ హిమాన్షు శుక్ల బుధవారం ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలులో ఉన్నాయో లేదో సమగ్రంగా పరిశీలించాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసులురెడ్డికి కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో బాణా సంచా తయారీ, విక్రయ కేంద్రాలు, గోదాముల్లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. తయారీ కేంద్రాల సమీపంలో పాఠశాలలు లేదా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలు లేకుండా చూసుకోవాలని, కేవలం లైసెన్సు పొందినవారే బాణాసంచా తయారీ, నిల్వలు నిర్వహించాలన్నారు. నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే టపాసులు కాల్చేటప్పు డు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు.

### కమీషనర్‌ను సన్మానించిన కార్మికులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూర్ మున్సిపాలిటీ ఉత్తమ మున్సిపాలిటీగా ఎంపిక అయినందుకు కమిషనర్ గంగా ప్రసాద్‌కు అవార్డు వచ్చిన శుభ సందర్భంలో మున్సిపాలిటీ వర్కర్స్ ఏఐటీయుసీ మున్సిపల్ కార్మికులు నాయకులు బుధవారం అభినందనలు తెలిపారు. గంగాప్రసాద్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆత్మకూరు కార్యదర్శి బెల్లంకొండ హాజరత్తయ్య ప్రచార కార్యదర్శి దొమ్మరాజు వాసు అండ్ కే.నాగేంద్ర ట్రెజరర్ ఎం.చెంచయ్య కార్మికులు అందరూ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి

### ప్రభుత్వ గౌరవ సలహాదారుడు డాక్టర్ జి.సతీష్ రెడ్డి




**నెల్లూరు, కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని 23 మున్సిపల్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారుడు, డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి వివిధ శాస్త్ర సాంకేతిక పురోగాభివృద్ధి అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించిన ఈ సదస్సులో స్వాగత ఉపన్యాసంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.బాలాజీ రావు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో మంత్రి నారాయణ ఆధ్వర్యంలో 14 హై స్కూల్స్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, అన్ని పాఠశాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, ఆట స్థలాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రతి విద్యా సంవత్సరం జూన్ 12న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్టూడెంట్ కిట్ అందజేస్తూ, ఇస్కాన్ సిటీ వారిచే మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తూ, ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ద్వారా రూ.15వేలతోపాటుగా విజయ దీపిక పుస్తకాలను అందజేస్తామని తెలియజేశారు. విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని, ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఈ స్థాయికి చేరుకున్న వారేనని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల ఉన్నతికి నిదర్శనంగా ప్రతి విద్యా సంవత్సరంలో పురోగతి సాధిస్తున్నామని, 2023 – 75. 61శాతం, 2024 – 88.17శాతం 2025 – 83.58శాతం సాధించడంతోపాటు రాష్ట్రంలోనే 13వ స్థానంలో 85.10 శాతంతో నెల్లూరు టౌన్ నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో 148 ఉపాధ్యాయ పోస్టులు మంజూరు కాగా, ఈనెల 13వ తేదీన నూతన ఉపాధ్యాయులుగా డీఎస్సీ వారిచే పూర్తి చేస్తామని తెలియజేశారు. మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ హమీద్ మాట్లాడుతూ.. శాస్త్రవేత్తలను మించిన సూపర్ స్టార్లు లేరు, అసలైన హీరోలు శాస్త్రవేత్తలని అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ మాట్లాడుతూ.. నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల అభ్యున్నతి కోసం గొప్ప కార్యక్రమం చేపట్టామని, నెల్లూరు జిల్లా మీద ప్రేమను ఈ కార్యక్రమం రూపంలో వ్యక్త పరుస్తున్న సతీష్ రెడ్డికి ధన్యవాదాలను తెలియజేశారు. పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమం అడాప్ట్ చిల్డ్రన్‌లో భాగంగా వీఆర్ మున్సిపల్ హై స్కూల్ పిల్లలకు అవసరమైన అన్ని వసతులను కల్పించి ఉన్నతమైన విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం రామేశ్వరంలోని చిన్న గ్రామంలో ప్రభుత్వ పాఠశాల చదివారని, విద్యతోనే గొప్ప శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతి అయ్యారని తెలిపారు. అదేవిధంగా తాను కూడా గవర్నమెంట్ స్కూలు మహిమలూరు పాఠశాల, విఆర్ కాలేజీలో చదివానని, అబ్దుల్ కలాం వేసిన బీజం వల్ల ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిందని విద్యార్థులకు వివరించారు. మున్సిపల్ విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన కోసం యుద్ధ ట్యాంక్‌ను ఏర్పాటుచేసి అవగాహన కల్పిస్తానని తెలియజేశారు. స్వదేశీ ఆలోచనలతో రూపొందించిన ఆత్మ నిర్భర్ భారత్ ఆయుధాలతో భారత్ వివిధ యుద్ధాలలో గొప్ప విజయం సాధించిందని తెలియజేశారు. బ్రహ్మోస్ క్షిపణిని రష్యాతో కలిసి తయారు చేశామని, బ్రహ్మోస్‌లో సొంతంగా రూపొందించిన సాఫ్ట్వేర్ ఉందని సతీష్ రెడ్డి తెలియజేశారు. బ్రహ్మోస్ క్షిపణితో పాక్ పై విజయం సాధించామని, భారత దేశానికి ఎటువంటి నష్టం కలగలేదని వివరించారు. భారతదేశంలో క్షిపణులకు నాంది పలికింది అబ్దుల్ కలాం అని, ఈనెల అక్టోబర్ 15న ఆయన పుట్టినరోజు వేడుకలను అన్ని పాఠశాలలో ఘనంగా జరుపుకోవాలని సతీష్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్‌రెడ్డి పదవ తరగతి పిల్లల నిర్దేశించి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి రాత్రింబవళ్లు కష్టపడి చదవాలని, స్కూలుకు మంచి పేరు తేవాలని, నెల్లూరుకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు జవాబులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్, డీఈఓ బాలాజీ రావు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, డిప్యూటీ డీఈఓ నాయక్, నెల్లూరు అర్బన్ ఎంఈఓలు తిరపాల్, హమీద్, వివిధ స్కూల్స్‌కు సంబంధిం చిన ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.